క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోండి



పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న అధికారి

పుట్టపర్తి అర్బన్: ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ ఆదివారం సూచించారు. ఈనెల 24 వతేదీ వరకూ మాత్రమే గడువు ఉందన్నారు. మే 4, 6 తేదీల్లో పుట్టపర్తి సమీపంలోని చిన్నపల్లి హైస్కూల్ లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, అదే రోజు ఎన్నికల విధులకు కేటాయించిన అధికారులకు ఉదయం శిక్షణ తరగతులకు హాజరై మధ్యాహ్నం పోస్టల్ బ్యాలెట్లు సమర్పించాలన్నారు. ఇక బీఎల్‌ఓలుగా ఉన్న సచివాలయ ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందన్నారు.

భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి ఊరేగింపు

అమడగూరు: చీకిరేవులపల్లి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరీ అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారి 16 గ్రామాల ఊరేగింపులో భాగంగా ఆదివారం చీకిరేవులపల్లిలో డప్పు, మంగళ వాయిద్యాల నడుమ యువకులు అమ్మవారి పల్లకీని భుజాలపై ఎత్తుకుని ఊరేగింపు చేపట్టారు. ప్రతి ఇంటి ముందు భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. గతేడాది కోర్కెలు కోరుకున్న వారు ఈసారి కోర్కెలు తీరినందున అమ్మవారికి వడివేలును సమర్పించారు. తెల్లవారుజామున అమ్మవారిని రెడ్డివారిపల్లికి తరలించారు.

సుపరిపాలనకు పట్టం కట్టండి



కృష్ణాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: ఎన్నికల్లో సుపరిపాలనకు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన ఆదివారం బుక్కపట్నం కృష్ణాపురంలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ హుస్సేన్, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు,విశ్రాంత ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకట చౌదరి, షఫీ, ఎంపీటీసీ కేశవ, గొల్ల కిష్ట, గ్రామ కమిటీ అధ్యక్షుడు శైలకుమార్, వార్డు మెంబర్ ఓబులప్ప పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



కటారుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

గాండ్లపెంట: సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా ఓటర్లను అభ్యర్థించారు. జురుకువారిపల్లి, ద్వారనాల, నల్లసానివారిపల్లి, ముద్దన్నగారిపల్లి, కటారుపల్లి క్రాస్, గజ్జలవాండ్లపల్లి, కటారుపల్లిగొల్లపల్లి, దాసరిండ్లు, మాలపల్లి, బలిజపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఓటర్లను కలిసి హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యేఅభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్‌ల 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మైజార్టీతో గెలిపించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కరరెడ్డి, మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ గంగోజమ్మ, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి,జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి నరసింహగౌడ్, సర్పంచ్‌లు నాగభూషణంరెడ్డి, రవీందారనాయక్, ఆంజనేయులు, రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ దామోదర్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ నేత కృష్ణారెడ్డి, మాజీ జడ్పీకోఆప్షన్ సభ్యుడు సీఎస్ అబ్దుల్‌రౌఫ్, మైనార్టీ కన్వీనర్ బహువుద్దీన్, ఉపసర్పంచ్ సైదు, ఇక్బాల్, ఆర్బీకే అధ్యక్షుడు శంకరనాయుడు, నాయకులు ఉత్తన్న, హరిప్రసాద్‌రెడ్డి, పూల రామక్రిష్ణ, వేమయ్య,వేమనారదులు, రవీంద్రారెడ్డి, రామ్మోహన్, మాజీ సర్పంచ్‌లు గంగాద్రి, శ్రీరాములు, గంగాధర్, మాజీ డైరెక్టర్లు పురుషోత్తంరెడ్డి, ఫరూక్, మేకల నరసింహులు, కొండయ్య, మైను పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

నల్లచెరువు: జోగన్నపేట, బొమ్మిరెడ్డిపల్లి, చిన్నయల్లంపల్లి, రాట్నాలపల్లి, చెవిటివారిపల్లి, తిరుమల దేవరపల్లి, మద్దిమడుగు, నీలవాండ్లపల్లి, దామవాండ్లపల్లి, కె.పూలకుంటలో సోమవారం ఉదయం వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రచారం నిర్వహించనున్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్



ఫ్యాన్ గుర్తు చూపిస్తూ వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మక్బూల్‌అహ్మద్



కదిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్

ఎన్‌పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ అన్నారు. ఆదివారం సోమరాజుకుంట, కోటిరెడ్డిపల్లి, హరిజనవాడ, పాతూరు, ధనియానిచెరువులో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పార్టీ సీనియర్‌నేత బాలక్రిష్ణ నాయుడు లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున బాణాసంచాపేల్చి, గజమాలలతో నాయకులను సత్కరించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. మక్బూల్‌అహ్మద్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం సాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజల మేలు కోరే వైఎస్సార్‌సీపీ కి అండగా నిలిచి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. వైస్ ఎంపీపీ కేశవ రెడ్డి, స్థానిక సర్పంచ్ దిల్షాద్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, అల్లాబక్షు, బాబ్జాన్, అంజద్, బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచులు భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నబీ సాబ్, సామిరెడ్డి, రామకృష్ణ, వాటర్‌షెడ్ చైర్మన్లు కృష్ణారెడ్డి, ఓబుళరెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, గ్రామ కన్వీనర్లు అస్లం, కృష్ణారెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, సర్పంచ్ రామాంజులురెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్లు భాస్కర్, సుహేల్‌ఖాన్, మండల మాజీ కన్వీనర్ బాబాఫకృద్దీన్, నాయకులు చెన్నక్రిష్ణారెడ్డి, సంతోష్, నారాయణ స్వామి, ఎం.పుల్లారెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ఎం.మహేశ్వరరెడ్డి, అంజన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీరాములు, మాధవరెడ్డి, తిరుమలనాయుడు, గోవిందు నాయక్, శేఖర్‌నాయుడు, హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసేవ చేసుకునే అవకాశం కల్పించండి

కదిరి టౌన్: కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ ఓటర్లను కోరారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో పార్టీ పట్టణాధ్యక్షుడు జిలాన్‌బాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మక్బూల్ ఓటర్లతో మాట్లాడుతూ సొంత ఊరికి కొంతైనా మేలు చేయాలనే ఆలోచనతో ఎన్నికల బరిలో నిలిచానన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించి మీ అందరికీ సేవ చేసే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాలను కలుపుకుపోవడంతో పాటు నిత్యం అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానన్నారు. మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి తనతోపాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసా సాదిక్‌బాషా, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, వైఎస్సార్ సీపీ యువ నాయకులు ప్రణీత్‌రెడ్డి,సాదత్ అలీఖాన్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పథకాలే శ్రీరామరక్ష



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడీచెరువు: దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన జగనన్న పాలనే తమకు శ్రీరామ రక్ష అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. తంగేడుకుంట, అల్లాపల్లి, సున్నంపల్లి, ఓడీచెరువు, మామిళ్లకుంట్లపల్లి, డబురువారిపల్లి, కొండకమర్ల పంచాయతీల్లో కార్యకర్తల సమావేశంలో దుద్దుకుంట మాట్లాడారు. ప్రతి గడపకు వెళ్లి ఓటు అడిగే హక్కు మనకుందన్నారు. పార్టీలకతీతంగా మనం అందరికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ప్రతి పంచాయతీకి ఎంత మెజారిటీ రావాలో చెబుతూ అందుకనుగుణంగా కార్యకర్తలందరూ విభేదాలు పక్కన పెట్టి పని చేయాలని కోరారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో పని చేస్తున్న తనను ఆశీర్వదించాలన్నారు. నేషనల్ హైవేతో ఈ ప్రాంతంలో భూముల రేట్లకు రెక్కలొచ్చాయని, రాను రాను ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలియజేశారు.

బాబు బ్యాచ్‌కు గుండెల్లో గుబులు..

సర్వేలన్నీ వైఎస్సార్‌సీపీదే విజయమని స్పష్టం చేస్తున్నాయని, మరోవైపు ఎన్నికల ప్రచారంలో వస్తున్న ప్రజాదరణ చూసి బాబు బ్యాచ్ కు గుండెల్లో గుబులు మొదలైందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా పుట్టపర్తిలో ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండానేన్నారు. అబద్ధాలు ఎక్కువ రోజులు పని చేయవని, నిజాయితీగా పనిచేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, నాయకులు బాబు స్వామి, వెంకటేశ్ ప్రసాద్‌స్వామి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

బీఫాం అందుకున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



బీఫాం అందుకుంటున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి జిల్లా పార్టీ నాయకులు బీఫాం అందజేశారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, నవీన్‌నిశ్చల్ చేతుల మీదుగా పార్టీ రాష్ట్ర నాయకుడు పృథ్వీరెడ్డి ప్రకాష్‌రెడ్డికి బీఫాం అందజేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున వరుసగా మూడోసారి రాప్తాడు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా నాయకులకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

30 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

తనకల్లు: బొంతలపల్లి, చెంద్రాయునిపల్లి, పూలకుంటపల్లికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు సీఈసీ సభ్యుడు జక్కల ఆదిశేషు ఆధ్వర్యంలో ఆదివారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి బీఎస్ మక్బూల్ అహ్మద్ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు టీడీపీ నాయకులు ఎల్, మనోహర్, దొమ్మరి రెడ్డెప్ప, మునివెంకట, గోపటి నరసింహారెడ్డి, జీ. వెంకట సుబ్బారెడ్డి తదితరులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు చలపతి, శ్రీనివాసులునాయుడు, భక్తవత్సలరెడ్డి, సంజీవురెడ్డి దేశాయ్, అశోక్‌రెడ్డి, ఎంబీ నరసింహులు,ఖాదర్‌వలి, గోవిందురెడ్డి, డీఆర్ వెంకటరమణారెడ్డి, జీ. శ్రీనివాసులు, శశికుమార్‌రెడ్డి, అశ్వర్థనారాయణ, వెంకటరెడ్డి, శ్రీనివాసులు, కొండా మల్లికార్జున, నీలకంఠారెడ్డి, రామ్‌దేశాయ్, రెడ్డిపీరా, ముస్తఫా, హేమశేఖరరెడ్డి, శ్రీకంఠారెడ్డి, జవహరుద్దీన్, బాబాఫకృద్దీన్, గోపాల్‌నాయక్ , మాధవ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి మాజీ కౌన్సిలర్

కదిరి టౌన్: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన టీడీపీ మాజీ కౌన్సిలర్ డీకే.ముబీన్‌తాజ్ ఆమె భర్త డీకే ఫారుక్ అతని అనుచర వర్గం 50 కుటుంబాలు ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మక్బూల్ అహ్మద్ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మక్బూల్, బోయ శాంతమ్మను విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషా, పట్టణాధ్యక్షుడు జిలాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న అఖిల్

కదిరి టౌన్: రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తనయుడు బీఎస్ అఖిల్ పేర్కొన్నారు. పట్టణంలోని 31వ వార్డులోని వార్డు కౌన్సిలర్ వలీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, కరీమ్, ఇమ్రాన్, అల్తాఫ్,బాబా, రమేష్, బాబ్జాన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనకు షాక్



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కొత్తచెరువు టీడీపీ నాయకులు, కార్యకర్తలు

- 200 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

పుట్టపర్తి: బుక్కపట్నం, గూనిపల్లి, పాముదుర్తిలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే కొత్తచెరువు, బుక్కపట్నంలో పలువురు జనసేన నేతలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీరందరికీ ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బలిజ కులస్తులు, ముస్లింలు, నాయీ బ్రాహ్మణులు ఉన్నారు. రిటైర్డు డీఈ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కంచవీర్ల గౌరమ్మ ఆధ్వర్యంలో బుక్కపట్నానికి చెందిన మంగళి నారాయణస్వామి, కాలువ శ్రీరాములు, దేవిశెట్టి కేశవ, గందోడి రాజు, గందోడి పద్మ, దాసరి కిషోర్, ఓబిలేసు,బాషా, కుమ్మరి నాగభూషణ, రఘు, వసీం అక్రమ్, సిద్దిక్, తరుణ్‌కుమార్, హుస్సేన్,బాబా ఫకృద్దీన్, నజీర్ బాషా, దాదాపీరా, గౌస్‌మోదీన్,షాహిద్, అశోక్, కుమార్, గౌతమ్, ప్రభాకర్,బాబు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, డీలర్ శంకర్, నామగొండ్ల నాగేంద్ర, ఎంకె.శంకర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాముదుర్తి నుంచి..

పాముదుర్తికి చెందిన లక్ష్మినారాయణమ్మ, రామాంజనమ్మ, ఖాజాబీ, గంగమ్మ, అనంతమ్మ, ఉమాదేవి, కృష్ణవేణి, రమాదేవి, గంగా, రామసుబ్బమ్మ, గంగన్న, నాగరాజు, బాబు, గంగాద్రి, చలపతి, వెంకట్రాముడు, వెంకటస్వామి, నాగప్ప ,నరేష్, రామాంజి తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు.

గూనిపల్లి నుంచి..

విజయలక్ష్మి, చిన్న, కృష్ణమ్మ, వెంకటలక్ష్మి, రామకృష్ణమ్మ, వెంకటలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మీనరసమ్మ, గంగమ్మ, లక్ష్మమ్మ, ఆదెమ్మ చెన్నమ్మ, అంజనమ్మ, జయమ్మ, రాజు, రామాంజనేయులు, గంగన్న, భాస్కర్, గాండ్ల భాస్కర్, పి.కృష్ణమ్మ, సుధాకర్, శివయ్య తదితరులు పార్టీలో చేరారు.

కొత్తచెరువు నుంచి

కొత్తచెరువు నుంచి వెంకటేష్, రాధమ్మ, శివమ్మ, ఫాతిమా, ఈశ్వరమ్మ, నాగలక్ష్మమ్మ, రామాంజనమ్మ, రమేశ్, పార్థ, కనుముక్కల అంజి, అనంతపురం వెంకటేష్ తదితరులు పార్టీ సీనియర్‌నేత దాల్ మిల్ సూరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

శ్రీధర్‌రెడ్డిని గెలిపించండి

- దుద్దుకుంట అపర్ణారెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

నల్లమాడ: మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ఓటర్లను కోరారు. పాతబత్తలపల్లి పంచాయతీలోని ఎస్.ఎనుమలవారిపల్లి, క్వార్టర్స్, చంద్రాయనిపల్లి గ్రామాల్లో ఆదివారంఅపర్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియపర్చారు. జగనన్న సీఎం అయితే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఆయా గ్రామాల్లో అపర్ణారెడ్డికి ఘన స్వాగతం లభించింది. సర్పంచ్ మాసే రెడ్డెమ్మ, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, సహకార సంఘం అధ్యక్షులు ఏ.గంగిరెడ్డి, నాయకులు రంగప్ప, నరసింహమూర్తి, నారపరెడ్డి, రామప్ప, కొక్కంటి శ్రీనివాసరెడ్డి, రెడ్డిశేఖర్, సురేంద్ర, రామక్రిష్ణారెడ్డి, తోలేటి మోహన్‌రెడ్డి, క్రిష్ణవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

మక్బూల్‌ను ఆశీర్వదించండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను ఆశీర్వదించాలని ఆయన సతీమణి బీఎస్ దిల్షాద్ పర్వీన్ ఓటర్లను కోరారు. ఆదివారం పట్టణంలోని 21వ వార్డులో ఇంచార్జ్ ఫి.ఎండి.షకీల్, సేగు శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బీఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగాదేవి, మాజీ చైర్మన్ వేమల ఫర్హానా ఫయాజ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాఘవేంద్ర, పవన్, అరీఫ్, అమీనుల్లా, జావిద్, అలీ, రాము పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వండి



చెన్నేకొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇస్తే రాష్ట్రం, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతాయని తోపుదుర్తి శైలజారెడ్డి ఓటర్లకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలుకరించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చరిత్రలోని ఎన్నడూ లేని విధంగా కుల, మత పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గం ప్రశాంతగా ఉందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలు అందాలంటే జగన్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకురాలు గంగుల భానుమతి, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, డోలా రామచంద్రారెడ్డి, సర్పంచులు ధనుశ్రీ, కృష్ణమూర్తి, రామాంజనేయులు, ఎంపీటీసీ పల్లెన్నగారి జ్యోతి, కన్వీనర్ నర్సిరెడ్డి నాయకులు పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, కిష్ట వెంకటేష్, నారాయణ స్వామి, కృష్ణమూర్తి, కిష్టప్ప పలువురు నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఓడీచెరువు: డి.చెర్లోపల్లికి చెందిన ఈశ్వరప్ప ఆదవారం గుండెపోటుతో మరణించాడు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఈశ్వరప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంక్షిప్త సమాచారం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బత్తలపల్లి: గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆదివారం వెంకటగారిపల్లి, బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీల్లో తమ సిబ్బందితో కలిసి ఆయన కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రౌడీ షీటర్లుకు, గత కేసుల్లో నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏఎస్ఐలు తిరుపాలు, సోమశేఖర్‌మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చెన్నేకొత్తపల్లి మండలంలో ప్రచారం

చెన్నేకొత్తపల్లి: మండలంలోని పైలబోయలపల్లి, కోటంపల్లి, కొండకిందపల్లి, పల్లెన్నగారిపల్లి, వెంకటాపంల్లి, పులేటిపల్లి గ్రామాల్లో సోమవారం ఉదయం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

కనగానపల్లి: ముక్తాపురంలో సోమవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ముక్తాపురం లక్ష్మినారాయణరెడ్డి, కన్వీనర్ అమరనాథరెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి ప్రచారం ప్రారంభం అవుతుందన్నారు.

పొలిమేర పెద్దమ్మకు ప్రత్యేక పూజలు

ధర్మవరం అర్బన్: స్థానిక మారుతీనగర్‌లో వెలసిన పొలిమేర పెద్దమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నిర్మించి మూడేళ్లు పూర్తికావడంతో అమ్మవారిని తమలపాకులు, వివిధ రకాల పూలు, నిమ్మకాయలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, నాయకులు రాజగోపాల్‌రెడ్డి, పూజారి పెద్దన్న, కాశీవిశ్వనాథ్, నాగన్న పాల్గొన్నారు.

గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవుడు

తాడిమర్రి: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష్మీచెన్నకేశవస్వామి గరుడ వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు మామిళ్లపల్లి జయరామయ్య, మామిళ్లపల్లి సంతోష్‌శర్మ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలకు వెండి, బంగారు ఆభరణాలు తొడిగి, పలు రకాల పుష్పమాలలతో అందంగా అలంకరించారు. అనంతరం మామిడి తోరణాలు, కొబ్బరి మట్టలు, పూలమాలలతో అలంకరించిన పల్లకీలో స్వామి విగ్రహాలను ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తనకల్లు: అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. వివరాలు.. చీకటిమానిపల్లికి చెందిన అనిత (25) ఇటీవల అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

కరాటే మాస్టర్‌కు తీవ్రగాయాలు

కదిరి టౌన్: మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కరాటే మాస్టర్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. పట్టణానికి చెందిన షెక్షావలి బ్లూమూన్ పాఠశాల్లో విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చి తిరిగి బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. బైక్ టైర్ పంక్చరై అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిని అతడిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషంగా ఉండటంతో బెంగళూరుకు తరలించినట్లు బంధువులు తెలిపారు.